సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్
- నగరంలో సిబ్బందితో సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ దిలీప్‌కుమార్

నిజామాబాద్ సిటీ: కార్పొరేషన్ పరిధిలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ సూచించారు. నగరంలోని బల్దియా కార్యాలయంలో శనివారం ఆయన సర్వేపై సూపర్‌వైజర్లతో సమీక్ష నిర్వహించారు. నగరంలో జరుగుతున్న సర్వే తీరును అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో స్థానికులతో వస్తున్న సమస్యలు అడిగారు. ప్రతి ఇంటికీ సర్వే చేయాలని ఆదేశించారు. ఎన్యుమరేటర్లకు కేటాయించిన ఇళ్లను(యూనిట్) సర్వేచేసి వివరాలు తప్పులు లేకుండా నమోదుచేయాలని సూచించారు. నగరంలో 93వేల ఇళ్లకు స్టిక్కరింగ్ ప్రక్రియ జరిగిపోవాలన్నారు. కొన్ని డివిజన్లలో ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్న విషయం గుర్తుచేశారు. ఇప్పటివరకు స్టిక్కరింగ్ చేయకపోతే సర్వే ఎప్పుడు పూర్తిచేస్తారని ప్రశ్నించారు. ఎన్యుమరేటర్లు సర్వేను సీరియస్‌గా తీసుకోవాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని అన్నారు. త్వరలో జిల్లాకు ప్రత్యేక టీం వస్తుందని వారు క్షేత్రాస్థాయిలో సర్వే నివేదిక ఆధారంగా చెక్ చేస్తారని తెలిపారు. ఆ సమయంలో సర్వే రిపోర్టులో తేడాలు వస్తే ఇబ్బందులు పడాల్సివస్తుందని హెచ్చరించారు. సకాలంలో 100శాతం సర్వే పూర్తికావాలన్నారు. కార్పొరేటర్‌లు, డివిజన్ నాయకులు, ఆశలు, అంగన్‌వాడీలు, ఇతరుల సహాయం తీసుకోవాలని సూచించారు.

నాణ్యమైన విద్యుత్ సేవలు అందిస్తున్నాం



ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న డీఈ ఉత్తమ్‌జాడే

సిరికొండ: విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందిస్తున్నామని ట్రాన్స్‌కో డిచ్‌పల్లి డీఈ ఉత్తమ్‌జాడే తెలిపారు. మండల కేంద్రంలోని బైపాస్ కాలనీకి మెరుగైన విద్యుత్ అందించడానికి నూతనంగా ఏర్పాటు చేసిన 160 కేవీఏ నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను డీఈ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ సరఫరాలో ఏవైనా ఇబ్బందులు ఉంటే సిబ్బంది దృష్టికి తేవాలని తెలిపారు. ఏఈ చంద్రశేఖర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బాకారం రవి, వీడీసీ చైర్మన్ జలంధర్, దేగాం సాయన్న, ఆసిఫ్, జలంధర్, లైన్ ఇన్‌స్పెక్టర్ బాలచంద్రం, లైన్‌మేన్లు జగన్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు మాయమాటలు నమ్మి మోసపోవద్దు



బహిరంగ సభలో అభివాదం చేస్తున్న ధన్‌పాల్

సుభాష్‌నగర్: కర్నాటక, తెలంగాణలో కాంగ్రెస్ గ్యారంటీలను వందరోజుల్లో అమలు చేస్తామని నమ్మించి మోసం చేసిందని, ఈ మాయమాటలు మహారాష్ట్ర ప్రజలు నమ్మి మోసపోవద్దని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. మహారాష్ట్రలో ఎన్నికల సందర్భంగా శనివారం భారతీయ జనతా మహాయుత కూటమి ఆధ్వర్యంలో భోకర్ తాలూకా పాలజ్‌లో భారీ బహిరంగ సభ ర్వహించారు. సభకు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్‌రావు చౌహాన్, ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే విశ్వాసం కోల్పోయిందని, అందుకే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని 8స్థానాల్లో గెలిపించారని తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం భారతదేశాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తుందన్నారు. భారతీయ జనతా మహాయుత కూటమికి మరోసారి అవకాశం కల్పించాలని ఆయన మహారాష్ట్ర ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం



ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు



అన్నదానం నిర్వహిస్తున్న నిర్వాహకులు



రథోత్సవంలో పాల్గొన్న గ్రామస్తులు

జక్రాన్‌పల్లి మండల కేంద్రంలోని దేవునితోటలోగల లక్ష్మీనరసింహ స్వామి ఆలయం ఆవరణలో శనివారం స్వామివారి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామాభివృద్ధి, ఆలయకమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. – జక్రాన్‌పల్లి

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు



పోలీసుల అదుపులో ఏబీవీపీ నాయకులు

తెయూ(డిచ్‌పల్లి): రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా ఏబీవీపీ నాయకులు అరెస్ట్ చేసి, ఉద్యమాన్ని ఆపలేదని సంఘ జాతీయ కార్యవర్గ సభ్యుడు శివ విమర్శించారు. రాష్ట్రశాఖ 'చలో బాసర ట్రిపుల్ ఐటీ'కి పిలుపునిస్తే పోలీసులు తమను వెళ్లకుండ అరెస్టు చేయడం సరికాదన్నారు. తెలంగాణ యూనివర్సిటీ ఏబీవీపీ నాయకులు సాయికుమార్, శివ, నవీన్, నితిన్ తదితరులను శనివారం పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ తీరును ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై న్యాయ విచారణ జరిపించాలన్నారు.

సుభాష్‌నగర్: బాసర ట్రిపుల్ ఐటీ ముట్టడికి వెళ్తున్న ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ, ఇతర నాయకులను నిజామాబాద్ రైల్వేస్టేషన్‌లో అక్రమంగా అరెస్ట్ చేయడం సిగ్గుచేటని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్ ఒక ప్రకటనలో విమర్శించారు. ట్రిపుల్ ఐటీలో జరుగుతున్న విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టాలని డిమాండ్‌చేశారు. వసతుల లేమి, నాసిరకమైన ఆహారం, తదితర ఇబ్బందులను పరిష్కరించాలన్నారు. భవిష్యత్‌లో విద్యార్థులు ఇలాంటి అఘాయిత్యాలకు ఒడిగట్టకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

క్లుప్తంగా

సభ్యత్వ లక్ష్యాన్ని పూర్తి చేయాలి



సిరికొండ: పార్టీ నిర్దేశించిన సభ్యత్వ లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేయాలని బీజేపీ మండలాధ్యక్షుడు అల్లూరి రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో శనివారం పార్టీ సభ్యత్వ నమోదుపై ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ శ్రేణులతో పలు అంశాలపై చర్చించారు. నాయకులు నక్క రాజేశ్వర్, రుమాండ్ల శ్రీనివాస్, లింబాద్రి, చింతుంట రామస్వామి, రంజిత్‌రెడ్డి, గోపి, బాబురావు, రాజేందర్, శ్రీనివాస్, సాయి, సురేష్ పాల్గొన్నారు.

అర్హులకు ప్రభుత్వ పథకాలు చేరాలి



నిజామాబాద్ సిటీ: రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుంచి సంక్షేమ ఫలాలు అందాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహిపాల్ అన్నారు. జిల్లాకేంద్రంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధితోపాటు ఇళ్లు లేనివారికి ఇళ్లు, అర్హులైన వారికి ఎకరం భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు సుమన్, ప్రేమ్ కుమార్, స్వామి, మురళి, మహేష్, నిశాంత్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి



నిజామాబాద్‌అర్బన్: మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఏజెన్సీల కార్మికుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శనివారం నగరంలోని డీఈవో కార్యాలయంలో డీఈవో అశోక్‌ను కలిసి వినతిపత్రం అందించారు. సంఘ నాయకులు మాట్లాడుతూ.. పెండింగ్ బిల్లులు విడుదల చేయకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. నాయకులు చక్రపాణి, సాయమ్మ, ఓమయ్య, నరేష్, బాలరాజు, లలితా, రమ్య, సుమలత కార్మికులు పాల్గొన్నారు.

పీజీలో స్పాట్ అడ్మిషన్లు

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని గిరిరాజ్ కళాశాలలో ఈనెల 19,20 తేదీల్లో పీజీ ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ రాంమోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. టీజీ సీపీగెట్–2024లో ఉత్తీర్ణులైనవారు, కానివారు సైతం ఇందులో పాల్గొనవచ్చన్నారు. ఆసక్తి గలవారు రూ.2100డీడీ తీసీ స్పాట్ అడ్మిషన్లకు హాజరు కావాలన్నారు. ఎంఏ, ఎంఎస్సీ, బీఎస్సీ కోర్సులలో అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



వెనిగళ్ల సురేష్, జిల్లా అధ్యక్షుడు



అరవింద్, జిల్లా ప్రధాన కార్యదర్శి

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని శంకర్‌భవన్ పాఠశాలలో శనివారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికలు నిర్వహించి, నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా వెనిగళ్ల సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పూదరి అరవింద్, జిల్లా ఉపాధ్యక్షులుగా మల్లేశం, భారతి, ఇబ్రహీం, గంగా ప్రసాద్, జిల్లా కార్యదర్శులుగా రేణుక, సురేష్ నరేందర్, రామకృష్ణలను ఎన్నుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇందల్వాయి గంగపుత్ర సంఘం..

ఇందల్వాయి: మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో శనివారం ఇందల్వాయి మండల గంగపుత్ర నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వాల్గొట్ నవీన్, ప్రధాన కార్యదర్శిగా పిప్పెర హనుమంతు, కోశాధికారిగా మైస గంగాధర్, ఉపాధ్యక్షులుగా దుబ్బాక స్వామి, పల్లికొండ ప్రవీణ్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కుమార స్వామి, దుబ్బాక గంగాధర్, ప్రసాద్, సాయిచరణ్, బాలకిషన్ ఎన్నికయ్యారు. గంగపుత్రుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

మోర్తాడ్: భీమ్‌గల్ మండలం చేంగల్ మాజీ సర్పంచ్ కట్కం గంగారెడ్డి, మరికొందరు ఇతర పార్టీల నాయకులు శనివారం కాంగ్రెస్‌లో చేశారు. వారికి కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గం ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి పార్టీ కండువాలు వేసి, కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. నాయకులు వసంత్, జీవన్, కన్నె సురేందర్, కుంట రమేష్, జేజే నర్సయ్య, అనంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



సిరికొండ: మండలంలోని తూంపల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థినులు జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు పీడీ నాగేష్ తెలిపారు. హర్యానాలో ఈ నెల 22 నుంచి 27 వరకు జరిగే జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థినులు పల్లె శివాని, పుల్లింటి విశాల్య, కాసుల శ్రీనిధి పాల్గొననున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా పీజీహెచ్ఎం రాములు, వీడీసీ సభ్యులు, ఉపాధ్యాయులు శనివారం హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు..



సిరికొండ: సిరికొండ సత్యశోధక్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నర్సయ్య తెలిపారు. ఎంపికైన విద్యార్థులు సాయికిరణ్, చందును పాఠశాలలో శనివారం అభినందించారు. ఉపాధ్యాయులు గంగారెడ్డి, పీఈటీలు అనిల్, సంతోష్ ఉన్నారు.

ట్రీ కటింగ్ మిషన్ అందజేత



జక్రాన్‌పల్లి: మండలంలోని అర్గుల్ గ్రామంలో శనివారం విద్యుత్ శాఖ అధికారులకు ట్రీ కటింగ్ మిషన్‌ను మాజీ సర్పంచ్ గోర్త రాజేందర్ అందజేశారు. రాజేందర్‌ను విద్యుత్ శాఖ అధికారులు అభినందించారు. ఏఈ ప్రవీణ్, లైన్ ఇన్‌స్పెక్టర్ జావెద్, లైన్‌మెన్ వసంత్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

గడుగు గంగాధర్‌కు సన్మానం..



నిజామాబాద్ రూరల్: రాష్ట్ర ఫార్మర్ వెల్ఫేర్ కమిషన్ డైరెక్టర్‌గా ఎంపికైన జిల్లా కాంగ్రెస్ నాయకుడు గడుగు గంగాధర్‌ను శనివారం నగరంలో జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గాదరి సంజీవ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు గడ్డం సతీష్‌రెడ్డి, తాడేం మాజీ సర్పంచ్ జలంధర్ రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

17వ డివిజన్ కార్పొరేటర్ భర్త మృతి

నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలోని 17వ డివిజన్ కార్పొరేటర్ మాయవార్ సవిత భర్త రాజు శనివారం అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఆదివారం గౌతంనగర్ స్మశానవాటికలో అంత్యక్రియాలు జరగనున్నాయి. దీంతో సవితను బీజేపీ నాయకులు, జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్ పరామర్శించారు.

చక్కెర ఫ్యాక్టరీని రైతులకు అప్పగించాలి

నిజామాబాద్ రూరల్: సారంగాపూర్ చక్కెర కర్మాగారాన్ని రైతులకు అప్పగించాలని ఎన్‌సీఎస్ఎఫ్ చైర్మన్ కొండెల సాయారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన ప్రభుత్వానికి లేఖ రాశారు. గతంలో హైకోర్టు వెల్లడించిన తీర్పు ప్రకారమే ప్రభుత్వం సారంగాపూర్ చక్కెర కర్మాగారాన్ని రైతులకు అప్పగించాలని తెలిపారు. వైస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీ సజావుగా సాగిందన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నిజామాబాద్ సిటీ: నగర శివారులోని మాదవనగర్ చెరువులో ఇటీవల ఆత్మహత్యకు యత్నించిన రూప కుటుంబాన్ని నగరంలో శనివారం ఐద్వా నాయకులు పరామర్శించారు. ఐద్వా నాయకులు సుజాత, వనజ,మాధవి, శ్రీదేవి తదితరులున్నారు.

తెలంగాణ పవర్ ఇంజినీర్ కార్యవర్గంలో చోటు



గుండెం శ్రీనివాస్



రెంజర్ల బాలేష్ కుమార్

సుభాష్‌నగర్: తెలంగాణ పవర్ ఇంజినీర్ అసోసియేషన్ ఎన్నికలు శనివారం నిర్వహించారు. కంపెనీ డిప్యూటీ సెక్రటరీగా గుండెం శ్రీనివాస్‌కు చోటు లభించింది. నిజామాబాద్ బ్రాంచ్ సెక్రెటరీగా రెంజర్ల బాలేష్‌కుమార్, జిల్లా కార్యదర్శిగా రెడ్డిగారి ప్రసాద్‌రెడ్డి, అడిషనల్ సెక్రెటరీగా శ్రీనివాస్, కోశాధికారిగా రవికుమార్ ఎన్నికయ్యారు. ఎన్నికైన వారిని విద్యుత్ ఉద్యోగ జేఏసీ ప్రతినిధులు అభినందించారు.

రక్తదాన శిబిరం

నిజామాబాద్ రూరల్: నగరంలోని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యాలయంలో శనివారంగా హుతాత్మతా దివస్ కార్యక్రమం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు దినేష్ ఠాకూర్ మాట్లాడుతూ.. అయోధ్య రామ మందిర్ కోసం ప్రాణాలర్పించిన కరసేవకులు, కోటరీ సోదరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు సభ్యులు రక్తదానం చేశారు. వీహెచ్‌పీ జిల్లా సహాయ కార్యదర్శి ధాత్రిక రమేష్ 50 సార్లు రక్తదానం చేసి అందరికి ఆదర్శంగా నిలిచారు. వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ ప్రతినిధులు గాజులదయానంద్, నాంపల్లి శేఖర్, పాతూరి మహేష్, సురేష్, సాయి, హరి తరుణ్, రణ్‌దీప్, సాయికిరణ్, చిలుక గణేష్, సాయిరాం, శ్రీధర్, నిఖిల్, కొడిమల శ్రీనివాస్, రాంప్రసాద్‌చటర్జీ, బాసొల్లా నికేష్, సుధీర్, సాయి, సతీష్,సంపత్ రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి మహిళ సంఘంలో చేరాలి

కమ్మర్‌పల్లి: మండలంలోని కోనసముందర్‌లో శనివారం ఐకేపీ ఆధ్వర్యంలో మహిళా సంఘాల్లో చేరాలని ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి మహిళలను ఆహ్వానించారు. 18 సంవత్సరాల నుంచి వివాహితురాలైన లేదా ఒంటరి స్త్రీగా ఉన్న ప్రతి మహిళ విధిగా మహిళా సంఘంలో చేరాలని కోరారు. ఐకేపీ మహిళలకు ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఏపీఎం కుంట గంగాధర్, సీసీ వర్షం శ్రీనివాస్, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు మౌనిక, వీవోఏలు పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	76,900	వెండి(కిలో)	93,700
22 క్యారెట్స్	71,132	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	30	గాజరుగడ్డ	50	80
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	40	60	దోసకాయ	30	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	35	60
బీర్నిసుకాయ	50	80	గోబిగడ్డ	30	60
కాకరకాయ	40	80	గోబిపువ్వు	50	90
వంకాయ	50	75	బీట్‌రూట్	50	90
పాలకూర	30	50	కరివేపాకు	40	70
మెంతికూర	60	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	50	80	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

ఉద్యోగం చేస్తూనే మరో కొలువు



గున్నాల నరేశ్, డొంకేశ్వర్



విజయరామరాజు, బెజ్జోరా



తోట ప్రణన్య, చౌట్‌పల్లి

డొంకేశ్వర్(ఆర్మూర్): ప్రభుత్వ ఉద్యోగం ఉండగానే గ్రూప్–4లో మరో ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించాడు డొంకేశ్వర్ వాసి గున్నాల నరేశ్. ఈయన గత ఐదేళ్లుగా పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్నాడు. ఈ ఉద్యోగం చేస్తూనే గ్రూప్–4 పరీక్ష రాయగా.. వైద్యారోగ్య శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యాడు. ఈసందర్భంగా తోటి పంచాయతీ కార్యదర్శులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

మారంపల్లి యువకుడు..

డొంకేశ్వర్ మండలం మారంపల్లి గ్రామానికి చెందిన యువకుడు గజం రాజు గ్రూప్–4 ఫలితాల్లో సత్తాచాటి, రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యాడు. కాగా కొన్ని రోజుల క్రితమే బ్యాంక్ క్లర్క్‌గా ఉద్యోగం సాధించగా, ఇప్పుడు గ్రూప్–4లో కొలువును కొట్టాడు.

మోర్తాడ్(బాల్కొండ): భీమ్‌గల్ మండలం బెజ్జోరాకు చెందిన విజయరామరాజు బీటెక్ చదివి ఎంబీఏ చేస్తుండగానే 2018లో సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. ప్రస్తుతం వేల్పూర్ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఆయన గ్రూప్–4 పరీక్ష రాసి, రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యారు.

కమ్మర్‌పల్లి మండలం చౌట్‌పల్లికి చెందిన తోట ప్రణన్య ఇటీవల ఏఆర్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. శిక్షణలో ఉండగా గ్రూప్ 4 పరీక్షలకు ప్రిపేరై, పరీక్ష రాసి, ప్రతిభ చూపడంతో వార్డు అధికారి పోస్టుకు ఎంపికయ్యారు. దీంతో వీరి కృషి ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా మారిందని చెప్పవచ్చు.

బోల్తాపడ్డ అంబులెన్స్



ఎడపల్లి: మండలంలో ని ఎంఎస్‌సీ ఫారం గ్రామం వద్ద శనివారం అతివేగంగా వెళ్తున్న ఓ అంబులెన్స్ బోల్తా పడింది. వెంటనే స్థానికులు ఘటన స్థలానికి చేరుకొని అంబులెన్సు డ్రైవర్ అరుణ్‌ను కాపా డారు. అతడికి స్వల్ప గాయాలయ్యాయి. రోగులను నిజామాబాద్‌లోని ఓ ఆస్పత్రివద్ద వదిలి పెట్టి బోధన్‌కు తిరిగివెళ్తుండగా ప్రమాదం జరిగినట్లు సమాచారం.

పశువైద్య శిబిరం

రుద్రూర్: మండలంలోని సులేమాన్‌నగర్ లో శనివారం పశువై ద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పశువులకు పలు చికిత్స లు చేశారు. కార్యక్రమంలో కోటగిరి మండల పశువైద్యాధికారి సురేష్, వెటర్నరి అసిస్టెంట్ సాయిరాజ్, తిరుపతి, హన్మాండ్లు, గోపాల మిత్రలు, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



పెర్కిట్: రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ అన్నారు. పె ర్కిట్‌లో పెర్కిట్ సొసైటీ, మెప్మా ఆధ్వర్యంలో ఏ ర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను శనివా రం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా కిరణ్ మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటను దళా దారులకు విక్రయించవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడా లని సిబ్బందికి సూచించారు. ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబాగౌడ్, సొసైటీ చైర్మన్ భోజారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మట్కా (తెలుగు)-10.25,4.35, 10.40
	లక్కీ భాస్కర్(తెలుగు)-1.40,7.35
స్క్రీన్-3	అమరన్(తెలుగు)-1.25 7.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	కంగువ 3డీ (తెలుగు)-9.30,12.50, 4.10,7.30,10.50
స్క్రీన్-2	మట్కా(తెలుగు)-12.10,3.35,7.00, 10.25
స్క్రీన్-3	అమరన్(తెలుగు)- 9.50
	సింగం అగైన్ (హిందీ)-1.20
	లక్కీ భాస్కర్ -4.30,7.45,11.00
స్క్రీన్ -4	భూల్ భులయ్యా (హిందీ)=12.35
	క(తెలుగు)-4.00
	అమరన్(తెలుగు)-7.15 10.45
లలితామహల్	దేవర పార్ట్-1 (తెలుగు)
దేవి	మట్కా (తెలుగు)
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	కంగువ 3డీ (తెలుగు)